


"స-రి-గ-మ-ప-ద-ని-స."

"ఏమండీ? మిమ్మల్నే!"

"మ-ప-ద-ని-స"

"ఒకసారిలా వస్తారా?"

"రిగమ-రిగమ-గమ"

"ఏమిటా గమగమలు? సంగీతం కట్టిపెట్టి ఒక్కసారి నేను చెప్పే సంగతి వింటారా?"

"గమపా-మపదా-పదనీ-దనిసా-సనిదా-నిదపా-దపమా-పమగా-మగరీ గరిసా-."

"అబ్బబ్బా! నన్ను రక్షించినవా రవుతారు మీ ఆలాపన ఆపుచేద్దురూ?"

"ఆగమన్నా ఆగదు. మహాసముద్రం పదనిస-దనిస-నిస."

"ఏమిటా నిషా? ఇప్పటికైనా ఆపు చేద్దురూ? ఎవ్వరైనావింటే నవ్విపోతారు."

"కాకులు లోకులు - కాదు కాదు. లోకులు కాకులు."

"పనిలేని మంగలి పిల్లితల గొరిగేట్ట. మీ తంతు అట్లా ఉంది. ఒక్కసారి నామాట విందురూ?"

"అంత చిరాకేలనే చిగురుబోడీ?"

"మీ నాటకాల రిహార్సలు యిక్కడ చెయ్యకండి. ముందు నామాట వినండి."

"కోపగించకే కోమలాంగీ?"

"నా ఖర్మకొద్దీ దొరికేరు. ఇంత వయస్సు వచ్చినా సంగీతం నేర్చుకోవడం-నాటకాల పిచ్చీను"

"సంగీతానికి వయస్సేమిటే? అది ఎప్పుడూ నిత్యయౌవనమే!"

"మీరూ నిత్యయౌవనులే! ఇంతకూ నేను చెప్పేమాట.

"మాటకుమాట తెగులు; నీళ్ళకు నాచు తెగులు."

"చూశారా! చూశారా! నేనంటే మీ కెంత వేళాకోళం అయిపోయానో?"

"తినగా తినగా గారెలు చేదు."

"పోనీలెండి. మీ యిష్టం వచ్చినట్టు మీరు ఉండండి. నా జోలికి రాకండి."

"అందితే జుట్టు; అందకపోతే కాళ్ళూనూ........."

"అది మీ మగవాళ్ళకే చెల్లుతుందిలెండి. ఇంతకూ నేను చెప్పేమాట."

"వినడానికి చెవులున్నాయి. చెప్పడానికి నోరుంది. ఆ రెండూ కలిస్తే యింకేముంది? రాద్ధాంతమే!"

"ఏమిటి మీ వేదాంతం? విషయం వివరంగా వినండి మరి."

"వినిపించవే చెలీ! విశదంబుగాను..."

"అబ్బబ్బా! వినలేకపోతున్నాను. ఇదే మైనా నాటకం స్టేజనుకున్నారా?"

"ప్రపంచమే ఒక నాటకం. అందుల మన మిద్దరం పాత్రలం."

"మీ పాత్రలూ మీరూ అటుండండి నేను చెప్పేది వినండి"

"వినరా గురుడా సద్గురు బోధా"

"సరిగ-సరిగా-రిగరి-గరిగా-"

"సద్గురుబోధ కాదిది. శ్రీమతి బోధ వినండి మరి."

"ఏమిటి నీ బొంద. నమ్మరాదురా-ఆ. ద దా. ని. ని-నమ్మరాదురా-రాదురా-దురా-రా

"నమ్మకపోతే మానేయండి-ఈ సంగ వినండి."

"నమ్మిచెడిన వారూ లేరూ ... నమ్మ చెడిపోతే పోతారూ......"

"మీ యిష్టం వచ్చినట్లు కూనిరాగా తీసుకోండి. వినకపోతే నాకేం! వె పోతాను."

"పోబోకు జీవా? పోయినవారు మ తిరిగి రారు."

"రామరామ. ఏమి మాటలండీ? నాకే నేనూ ఒకమూల కూర్చుంటాను. కదు కాలితే మీరే లేస్తారు."

"వెళ్ళకు మరి. ఏదో పనిమీద వచ్చి వట్టున్నావు?"

# ★ సరిగమలు ★

"నేను చెప్పేది మీరు వినిపించుకోరుగా! యిక్కడ నాకేమీ పనిలేదు."

"మంచిది. శీఘ్రమే నిష్క్రమించుము."

"నేను పోను."

"అదే మంచిదే! నిర్మల హృదయంలో నా గాన మాధుర్యమును చవి చూడుము-సససస-రిరిరి-గగగమ."

"హరి భగవంతుడా! నాకోసమే వీరికి సంగీతం నేర్పిస్తున్నటున్నావు. మాట విని పించుకోవడమే కష్టం అయిపోతుంది"

"కుసుమ కోమలీ! నీ కలవరమునకు కారణం?"

"నా ఖర్మ!"

"అందులకు నేను బాధ్యుడనా?"

"అవును. మీ కే?"

"ఎవ్విధమున?"

"వస్తు చంపక నాటకాల తెలుగులో మాట్లాడక మామూలు తెలుగులో మాట్లాడు దురూ?"

"సరే కానిమ్ము. ప్రేయసి కోరిక పాటిం చెదగాక!"

"అదిగో మళ్ళీ మొదలుపెట్టేరు."

"కడొచ్చి మొదలాడే కథ నీకు తెలి యదా?"

"తెలియకేం! మీలాంటి నాటకాల భర్త దొరికిం తర్వాత? అబ్బే! అప్పుడే అయి దయింది. యింకా పొయ్యి రాజెయ్యలేదు."

"అగ్నిహోత్రుడు ఆగ్రహించినాడా?"

"లేదు."

"మరి ఎందుకు రాజెయ్యలేదు."

"యిదిగో శెలవు దరఖాస్తు."

"ఆదివారం శెలవు దరఖాస్తు ఏమిటి?"

"మీది కాదు. నా శెలవు దరఖాస్తు."

"కారణం?"

"నాకు మూడురోజులు శెలవు మంజూరు చేయించండి."

"దానికి కారణం?"

"చాల్లెండి. మీ వేళాకోళం మీరూను."

"చచ్చాం పో! అదా సంగతి?"

"ఈ మూడురోజులు కొత్త పొయ్యి దగ్గర కూర్చోండి మరి."

"హాశోస్మి! పాపము శమించుగాక! అది నావల్ల కాదు."

"మరి భోజనం?"

"హోటల్ నుంచి కేరియర్ తెప్పిద్దాం."

"వీల్లేదు."

"సమ్మె చేస్తున్నావా?"

"కేరియరు తెప్పించడానికి వీలేదు. ఈ మూడు రోజులకు ఆరు రూపాయలు తగ లేస్తే యింక సంసారం చేసినట్టే."

"సంసారం సాగరం దుఃఖం. కిం కర్తవ్యం?"

"మీరు వంట చేయవలసిందే!"

"చచ్చిరి సోదరుల్ సుతుల్—తప్ప దంటావా?"

"తప్పదు మరి."

"మరి నాకు పాకశాస్త్రంలో అంత ప్రావీణ్యం లేదు."

ఒక పెద్ద వ్యాపారస్థుడు సబ్ ఇన్స్పెక్టరుకు ఫోనుచేస్తూ ఇలా చెప్పాడు:

"చూడండి నా కారుస్టీరింగ్, క్లచ్, బ్రేక్, గేర్ రాడ్ అన్నీ దొంగిలించారు. మీరు వచ్చి త్వరంగా దర్యాప్తు చెయ్యాలి."

"అలాగేనండి. తప్పకుండా" జవాబిచ్చాడు ఇన్స్పెక్టరు.

కొద్దిసేపట్లో తిరిగి ఫోన్ వచ్చింది. "క్షమించాలి. మీ రేమీ శ్రమపడ నవసరం లేదు. ఇంతకుక్రితం నేను వెనక సీటులో కూర్చున్నా నని మా అమ్మాయి ఇప్పుడే చెప్పింది."

—కే. సుభాస్ చంద్రబోస్



ఎల్లప్పుడూ మెరిసే చిరునవ్వు

గ్రీన్ కోలినోస్‌కు

ధన్యవాదాలు

గుణవంతమైన క్లోరోఫిల్ గూడియున్నటూత్‌పేస్టు

గ్రీన్ 'కోలినోస్' టూత్‌పేస్టును వాడుటకు నేడే ప్రారంభించండి, అది మీ పళ్లను ఎంత అద్భుతమైన మెరిసే తెల్లగా శుభ్రపర్చునో మీకే ఆశ్చర్యము కలుగును. దీనిలో రహస్యమేమనగా గ్రీన్ 'కోలినోస్' యందలి గుణవంతమైన క్లోరోఫిల్ యున్న మృదువైన నురగయున్న అతి చిన్న సందులలోకి చొచ్చుకుపోయి, దంతక్షయమును గలిగించే క్రిములను ధ్వంసపర్చి మీ పళ్లను ఇంతకు ముందుకంటె ఎక్కువ తెల్లగాను పరిశుభ్రంగాను జేయును!




ఎల్లప్పుడూ గ్రీన్ 'కోలినోస్'ను అడగండి



Registered User
Geoffrey Manners & Company Private Limited

"లేకపోయినా పర్వా లేదు లెండి. దూరంగా ఉండి నేను చెప్పుతూ ఉంటాను."

మళ్ళీ నా యాక్షనుకి నీడైరక్షన్ ఒకటా?"

"భయపడకండి. రియాక్షను ఏమీ రాదు లెండి."

"అయితే పర్వా లేదు."

"సరే లేవండి."

"దనిప-దనిపా-మపదనిపా-నిపా-పా"

"అబ్బబ్బా! చాల్లేదురూ?"

"సరిరిరి గగమమ-పప-దద-నిని-సస"

"పొయ్యిదగ్గరకూడా సంగీతమే!"

"పాడుతూ వంటచేస్తే ఎంతో పసందుగా ఉంటుందిట. పా-దనిప-దనిపా-నిపా—"

"ఎసరు పెట్టేరా?"

"ఇంకెవరికి పెటమన్నావు ఎసరు?"

"మీకు పుణ్యం ఉంటుంది. నేను చెప్పినట్లు చేయండి"

"సరే. చెప్పు"

"ఆ ఎసరులో బియ్యం పొయ్యండి"

"సరే! పోశాను"

"తెడ్డుతో కదపండి"

"సరే కదిపానూ"

"మూకుడు మూతెయ్యండి"

"సరే వే-శా-నూ—"

"ఆ వంకాయలూ-పచ్చిమిరపకాయలూ తరగండి"

"కంగారు పెటకు మరి. కోస్తున్నానుగా! సరే! తరిగాను"

"ఆ బొగ్గుల కుంపటికూడా రాజేయండి?"

"ఎందుకండీ?"

"నేను చెప్పినట్టు చేయండి"

"ఫన్యోస్మి! యిదిగో రాజేశాను"

"ఆ కూరగిన్నె ఆకుంపటిమీద పెటండి"

"పెట్టేను"

"ఈ ముక్కలన్నీ గిన్నెలో వేయండి"

"వేశాను. ఈ కొడలుకూడా వెయ్యనా"

"వద్దు. కావలిస్తే మీరు ప్రత్యేకంగా వేపుడుచేసుకు తినండి. తర్వాత మసాలా నూరండి"


మా వద్ద

కిర్లోస్కర్ ఇండియా మాన్

ఇంజన్లు, మోటారు పంపు

సెట్లు, చెఱకు గానుగలు

దొరుకును.

రేడియో అండ్ ఎలక్ట్రికల్సు.

విజయనగరం.

ఫోను :111 గ్రాం :RADELECT




చిక్కుతీసి .... జడవేసి .... పూలుపెట్టి ....

—ఫోటో: వై. వాసుదేవ్, గుంటూరు

"నూరేనూ"

"అదికూడా కూరగిన్నెలో వెయ్యండి"

"వేశాను"

"ఆరెరే! ఎసరు పొంగిపోతోంది. చెంబుతో కాస్తన్ని నీళ్ళు తెచ్చిపొయ్యండి"

"ఓ! ఆల్ రైట్!"

"అయ్యో! అయ్యో! చెంబుడు నీళ్ళూ పోసేశారే! పొయ్యికూడా ఆరిపోయింది"

"పోనీలే! గిన్నె దించేస్తాను"

"దింపకండి. దింపకండి. ఇంకా ఉడకందే! అదిగో! కూర మాడిపోతున్నట్టుంది. కాస్త తెడ్డు పుచ్చుకుని కదపండి. ఊ! త్వరగా!"

"ఒకమూల ఎసరంటావు. మరొకమూల కూరంటావు. ముందు ఈ పొయ్యి రాజేయనీ"

"పొయ్యి రాజేసిందాకా కూర ఊరుకుంటుందా? కదపండీ?"

"కదపడానికి యింకేముంది? అన్నం మసి బొగ్గులే!"

"నాకు తగ్గావారే దొరికేరు. మీ కొక నమస్కారం కానీ యింక చాలించండి మీ వంట. ఏ పుల్లమ్మనో, ఏ ఎల్లమ్మనో కేకేసి ఎట్లాగో బ్రతిమాలి చేయించుకుంటాను."

"నా వంట నీకు నచ్చలేదా?"

"నచ్చకేం! నిక్షేపంలా ఉంది. మీరు వండింది మీరే రుచి చూద్దురుగాని, ఇంక కదలండి యిక్కడనుంచి"

"ఈ సంగతి ముందే చెబితే చాలాబాగు డేది. ఇంకో రెండు స్వరాలు ఎక్కువ ప్రాక్టీసు చేసుకునేవాణ్ణిగా! గరిగమా రిగమా-రిగమా-గమగమ-గమా—"

"ఇంక జేసే పనేముంది? ఈరోజు అ వారంగా! తీరిగ్గా కూర్చుని కూనిరాగా తీసుకోవచ్చు."

"మంచిది మండోదరీ! కాదు కాద మంచిది మనోహరీ! సరిగమపదనిసా-రిగమ దనిసా-గమపదనిసా-మపదనిసా-పదనిస దనిసా నిసా-సా."


నారసింహ లేహ్యమ




బంగారుతో చేరినది. మేహమ నిస్త్రాణ, నిస్సత్తువ వగైరా హరిం బలము రక్తవృద్ధికల్గించును. 20 డబ్బి రు. 3-4-0. పోస్టేజిరు.1-1

పి. వి. ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమా పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

స్కినెడెక్స్

గజ్జి, దురదలు, పుండ్లు మొ

చర్మవ్యాధులకు దివ్యాంజనము

శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్

లిమిటెడ్, మదరాసు-30.